# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 254 | హైదరాబాద్ | శనివారం | 28- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-






# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- మన్మోహన్‌కు సోనియా, రాహుల్, ఖర్గేనివాళి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించా



రు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం మిగతా 2లో..

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

- పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి



న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు మిగతా 2లో...

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం




హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, మిగతా 2లో...

## విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

- రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన
- ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని
- కూటమి ప్రభుత్వం హామిని మరచిందని విమర్శలు
- సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస



అమరావతి,డిసెంబర్27ప్రజాక్షేత్రం:

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు. మిగతా 2లో...

నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి

## పచ్చి అబద్ధాలు

- బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్, డిసెంబర్ 27 ప్రజాక్షేత్రం:

సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా మిగతా 2లో...

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



హైదరాబాద్,డిసెంబర్27ప్రజాక్షేత్రం:

కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు మిగతా 2లో..

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల




- జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షల నిర్వహణ

హైదరాబాద్,డిసెంబర్27ప్రజాక్షేత్రం:

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్‌కు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జనవరి 2 నుంచి 20 వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యాశాఖ అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. మిగతా 2లో...

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

మెదటిపేజీ తరువాయి

చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.



### మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.



### మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం

మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలం దించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమాను లకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్క రణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరమని షర్మిల అన్నారు. భారత దేశ ఆర్థికశిల్పి మరణం దేశానికి తీరని లోటని వివరించారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి అందించిన సేవలు అమూల్యమని అన్నారు.

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి



మెదటిపేజీ తరువాయి

ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## రైతుల కోసం జైలుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేను కలిసిన మెతుకు ఆనంద్



**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

లగచర్ల రైతుల కోసం జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదలైన కొడంగల్ మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ మరియు జెడ్పిటిసి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

మెదటిపేజీ తరువాయి

ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్య క్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధి నేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటి కీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మో హన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనది. తెలంగాణ సమా జానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరపున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

మెదటిపేజీ తరువాయి

ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళ నకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళన లో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచి పోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదన పు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికా రికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదిక ల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్‌కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతు న్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

### నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి

## పచ్చి అబద్ధాలు

మెదటిపేజీ తరువాయి

ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

## న్యూ ఇయర్ గిఫ్టల పేరుతో మోసం

మెదటిపేజీ తరువాయి

ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే)్గ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ్గ÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## తెలంగాణ టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

మెదటిపేజీ తరువాయి

ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్-1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. జనవరి 2, 5, 11, 12, 19, 20 తేదీల్లో ఆరు రోజులు పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నాలుగు రోజులు పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. నవంబ ర్ 7 నుంచి 20 వరకు టెట్‌కు దరఖాస్తులు స్వీకరించగా.. దాదాపు 2.75లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యా య అర్హత పరీక్ష టెట్ కు సంబంధించిన హాల్ టికెట్లను టీజీ టెట్ కన్వీనర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. టెట్ రాతపరీక్షలను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు.ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీని తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన బంట్వారం కాంగ్రెస్ నాయకులు



**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సింలు, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి యాదగిరి,యువ నాయకుడు దోరేటి సుధాకర్, భూషణ్ గారిరమేష్, రజినీకాంత్, సారా యాదగిరి, బి. శివకుమార్, డాన్ కే.అనిల్‌కుమార్, మరియుతదితర యువనాయకులుపాల్గొనడం జరిగింది.

## రైలు పట్టాల మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**వరంగల్, డిసెంబర్ 27ప్రజాక్షేత్రం**

వరంగల్ కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దర్గా రైల్వే గేటు వద్ద 40 ఏండ్ల వ్యక్తి డెడ్ బాడీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. అయితే శుక్రవారం ఉదయం ఈ మార్గం గుండా వెళ్తున్న గూడ్స్ రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు బ్లూ కలర్ ప్యాంట్, తెలుపు రంగు షర్ట్ ధరించాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ 2 పార్టీల విలీన సభ పోస్టర్ విడుదల

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి న్యాలట అశోక్



**చేవెళ్ల డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

ఈ నెల 28 న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి న్యాలట అశోక్ మాట్లాడుతూ 2013లో వివిధ కారణాల రీత్యా విడిపోయిన న్యూ డెమోక్రసీ పార్టీలు నేడు విలీనం అవ్వాలనుకోవడం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతున్నారని, సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని, మతం పేరుతో చిచ్చు పెట్టి మనుషుల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తు ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. రచయితలను, మేధావులను, కళాకారులను, హక్కుల నేతలను అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన చెందారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో ఉన్న విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరిని సమీకృతం చెయ్యాలని కోరారు. అందులో భాగంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రెండు విప్లవ పార్టీలు డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజా స్వామికవాదులు, రెండు న్యూ డెమోక్రసీ పార్టీల కార్యకర్తలు 28న జరిగే సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాజేష్, బొజ్జి శ్రీకాంత్, ప్రభాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- జీవో నెంబర్ 51 రద్దు చేయాలి..
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వెల్లడి.



**పెద్దేముల్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం తాండూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏదైతే కార్మికులకు హామీలను ఇచ్చిందో వాటి ప్రకారం కార్మికులకు వేతనాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అదేవిధంగా గత మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ కార్మికుల యొక్క పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని.. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అభివర్ణించారు. కాగా మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని స్పష్టం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని, కారొబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, యూనియన్ మండల అధ్యక్షుడు పడగల అంబరయ్య, పిల్లి శ్రీనివాస్, బోడ సంగప్ప.. ఆయా పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పది రోజులుగా కదలని చెత్త బండి

- శంకర్ పల్లి మండలం సంకేపల్లిలో ఆగిన చెత్త సేకరణ
- పట్టించుకోని సెక్రటరీ నరహరి



**శంకర్ పల్లి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం సంకేపల్లి లో గత వారం, పది రోజుల నుంచి చెత్త సేకరణ ఆగిపోయింది. చెత్త సేకరణ నిలిచిపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటి ముందర చెత్త పుట్టగా ఏర్పడడంతో చెత్తను ఎక్కడ వేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. చెత్త వల్ల రోగాలు వస్తాయి అని భయాందోళనకు గురి అవుతున్నారు దీనిపై సిబ్బందిని వివరణ అడగక ట్రాక్టర్ చెడిపోయింది అని బాగు చేయడానికి సెక్రటరీ కానీ, అధికారులు కానీ ఎలాంటి చొరవ చూపడం లేదు అని, ఊరి సమస్య గమనించి మాజీ ఎంపిటిసి మేఘన సంజీవరెడ్డి ట్రాక్టర్ ని బాగు చేశారు. అని అన్నారు. అయితే ట్రాక్టర్ గ్రామపంచాయతీ వద్ద నిలపడం తో చుట్టుపక్కవారు చెత్తని ఏం చేయాలో తెలియక నిలుచున్న డాక్టర్ లో చెత్త వేసి వెళ్లారు. దానివల్ల చుట్టుపక్కల వారికి దుర్గంధం వస్తుంది. అని ఈగలు, దోమలు ఇంట్లోకి వస్తున్నాయి అని చుట్టుపక్కల వారు వాపోతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం గళం విప్పి గజ్జె కడుతాం

- వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటాం

**హైదరాబాద్ డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న అధ్యక్షతన కళానేతల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయని విమలక్క, మధుప్రియ, నల్లగొండ గద్దర్, దరువు అంజన్న, వరంగల్ శ్రీనన్న, రేలారే గంగ, మిట్టపల్లి సురేందర్, క్రాంతి దళ్ పృథ్వీరాజ్ యాదవ్, మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్, పాటమ్మ రాంబాబు, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, రేలారే ప్రసాద్, ఐలయ్య, యాకన్నలతో పాటు ప్రముఖ కళానేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ





వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదు, జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతు ఇచ్చిందని అన్నారు. కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి నేడు బలంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు - లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళను వినిపించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు. మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని అన్నారు. ఫిబ్రవరి 3 న జరుగు వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంలో కళానేతలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి ఎమ్మార్పీఎస్ కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారు. అందులో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనం

**శంకర్ పల్లి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

భారత ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణలో ఉన్న ఏపీజివిబి శాఖలు 01.01.25 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం కానున్నాయని శంకర్‌పల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చాణిక్య రెడ్డి తెలిపారు. మేనేజర్ మాట్లాడుతూ ఈ కార్యాచరణ కారణంగా బ్రాంచ్ బ్యాంకింగ్, ఏటీఎం, యూపీఐ, మొబైల్/ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏఈపిఎస్, సిఎస్ పి, మొదలైన అన్ని బ్యాంకింగ్ సేవలు నేటి నుండి 31వ తేదీ వరకు టిజిబిలో అందుబాటులో ఉండవు. అత్యవసర అవసరాల కోసం ఖాతాదారులు రూ.5 వేల వరకు నగదు పొందేందుకు తమ బ్రాంచిని ఈనెల 30, 31 తేదీలలో సందర్శించవచ్చు. మరిన్ని




మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800202725 కు కాల్ చేయండని కోరారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలియజేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌కి సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి



**నారాయణపురం డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

భారతదేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మహానేత దేశానికి ఎనలేని సేవలు అందించి భారతదేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ వార్త అత్యంత బాధాకరం.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వ్యక్తులు ధాన్యం కొనుగోళ్లు చేయవద్దు

**అశ్వారావుపేట డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**



మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో దళారులు రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారనే వార్తల నేపథ్యంలో తహసీల్దార్ స్పందించారు. రెవెన్యూ సిబ్బందిని కొనుగోలు కేంద్రం వద్దకు పంపించి ప్రైవేటు వ్యక్తులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొచ్చి ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేటు వ్యక్తులు ధాన్యం కొనుగోలు చేయవద్దన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లి, అంతారం, మల్కాపూర్ గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణానికి గాను ఎంపీ లాడ్స్?? నిధుల కింద ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల చొప్పున రూ.15 లక్షల నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం బీఎస్ఎన్ఎల్ బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, వార్డు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు, ప్రజలు తమ మస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ



సందర్భంగా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు సామ మాణిక్యరెడ్డి, మూడు గ్రామాల ప్రజలు ఎంపీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎంపీని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే రత్నం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గుండన్నగారి వెంకట్‌రెడ్డి, హరి, ఎదిరె శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# పోలీసుల ఆత్మహత్య.. అంతుచిక్కని మిస్టరీ

**కామారెడ్డి, డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

జిల్లాలో ముగ్గురి ఆత్మహత్యల కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. ఓ ఎస్సై, మహిళా కానిస్టేబుల్, ఓ యువకుడి ఆత్మహత్యలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మరణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుల సెల్ ఫోన్ డాటా, వాట్స్ ఆప్ చాటింగ్స్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. అలాగే ఈ ముగ్గురి బంధువులు, స్నేహితులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ముగ్గురి పోస్టుమార్టం రిపోర్టులు కీలకం కానున్నాయి. ఇద్దరు పోలీసుల, ఓ యువకుడి ఆత్మహత్య రహస్యాన్ని ఛేధించేందుకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సదాశివనగర్ సీఐ సంతోష్, ఎస్సై రంజిత్‌లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు నిన్న ఉదయం 11 గంటలకు కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బైక్‌పై బీబీపేట నుంచి బయలుదేరినట్లు పోలీసులు గుర్తించారు. నిఖిల్ తన బైక్‌ను ఎక్కడ పెట్టాడనేది తేలాల్సి ఉంది. అలాగే ఎస్ఐ సాయికుమార్ భార్య వాంగ్మూలం కీలకంగా మారనుంది. ఇవాళ ఎస్ఐ సాయికుమార్ స్వగ్రామం మెదక్ జిల్లా కొల్చారంకు దర్యాప్తు బృందం వెళ్లి సమాచారాన్ని సేకరించనుంది. భిక్కనూరు, కామారెడ్డి, బిబిపేట, అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు సమీపంలోని హొటల్‌లలో సీసీ ఫుటేజ్‌లను దర్యాప్తు బృందం పరిశీలించనుంది. వారి ఆత్మహత్యకు కారణాలేంటి.. ప్రేమ వ్యవహారమా?..లేక వివాహేతర సంబంధమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా.. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామ శివారులోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువులో దూకి ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల ఆత్మహత్య న్యూస్ వైరల్‌గా మారింది. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ 2018లో ఎస్సై అయ్యారు. ప్రస్తుతం భిక్కనూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 2014 బ్యాచ్‌కు చెందిన శృతి బీబీపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. శృతికి గతంలో వివాహం జరుగగా.. ఆ తరువాత విడుకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సాయికుమార్, శృతికి మధ్య వివాహేతర సంబంధం ఉందనే ప్రచారం ఉంది. ఆ తరువాత శృతికి నిఖిల్‌తో స్నేహం ఏర్పడి అది ప్రేమకు దారి తీసిందని.. ఇరువురు పెళ్లి చేసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన సాయికుమార్ నిన్న మధ్యాహ్నం శృతి దగ్గరకు వెళ్లారని.. ఆ తరువాత శృతి, నిఖిల్, సాయి కుమార్ కలిసి అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు వద్దకు వెళ్లినట్లు సమాచారం. అనంతరం వీరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా.. క్షణికావేశంలో శృతి చెరువులో దూకి



ఆత్మహత్యకు యత్నించగా.. ఆమెను కాపాడబోయి సాయికుమార్, నిఖిల్ కూడా చెరువులో దూకినట్లు పోలీసులు భావిస్తున్నారు. మొక్కలు, నాచు తీగల మధ్య చిక్కుకుపోయి సాయికుమార్, నిఖిల్ ఊపిరాడక చనిపోయి ఉంటారని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. వీరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా.. శృతి మొహంపై గాయాలు ఉన్నాయని సాయికుమార్, నిఖిల్ కలిసి తమ కుమార్తెను హత్య చేశారని ఆమె తల్లి ఆరోపిస్తోంది. మొత్తానికి ఈ ముగ్గురి ఆత్మహత్యలు పోలీసులకు సవాల్ అని చెప్పుకోవచ్చు. అసలు ఎందుకు ఆత్మహత్యకు చేసుకున్నారు... వివాహేతర సంబంధమే కారణమా లేక మరేదైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. త్వరలో ఈ మిస్టరీని చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

# నెహ్రూ కప్ చారిత్రాత్మకమైంది

- తోటమల్ల బాలయోగి
- నెహ్రూ కప్ వ్యవస్థాపకులు

**భద్రాచలం, డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

భద్రాచలంలో ప్రతి ఏటా నిర్వహించే నెహ్రూ కప్ చారిత్రాత్మకమైందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి వ్యాఖ్యానించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీలో సుందర స్వప్నంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక భారత దేశంలోనే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా 29 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఇందుకు కారణం భద్రాచలం క్రికెట్ ప్రేమికులే అన్నారు. నెహ్రు కప్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు తమ క్రికెట్ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. ప్రస్తుతం భారత మహిళ అండర్ 19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష కూడా నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందిందని వెల్లడించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబాద్ హెచ్.సి.ఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ తదితరులకు కూడా నెహ్రూ కప్ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో నెహ్రూ కప్పు ది ఒక పెద్ద రికార్డు అని, ఇన్నాళ్లపాటు ఈ టోర్నమెంట్ జరగటానికి స్థానికుల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు.

నెహ్రూ కప్ ను విజయవంతం చేయండి

**ఎస్.కె అజీమ్, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు**

భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్ కోరారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నెహ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు.

**ఆదివారం నుంచి క్రికెట్ పోటీలు : దాట్ల శ్రీనివాసరాజు, నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి**



డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూకప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నెహ్రు కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు తెలిపారు. ఈనెల 27 నుంచి టోర్నమెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో 29వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఎప్పట్లాగానే నెహ్రూ కప్ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీకి వన్నెతెచ్చిన టోర్నమెంటు నెహ్రూ కప్ అని వ్యాఖ్యానించారు

**రసవత్తరంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు : ఎస్ కే సలీం, నెహ్రూ కప్ కన్వీనర్**

నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, సమీప ఛత్తీస్గడ్ నుంచి రాష్ట్రం నుంచి కూడా పేరుందిన క్రికెట్ జట్లు ఈసారి టోర్నమెంట్లో పాల్గొంటున్నాయని నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం తెలిపారు. ఈ ఏడాది 21 టీములకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే మైదానాన్ని సిద్ధం చేశామని తుది ఏర్పాట్లపై నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్ బాబు, విద్యాసాగర్, పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నాయకులు ఘన నివాళి



**పెద్దేముల్ డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి పెద్దేముల్ మండల సీనియర్ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నరసింహులు మాట్లాడుతూ.. దేశానికి ఎనలేని సేవలు అందించి గొప్ప మహానీయుని దేశ ప్రజలు కోల్పోయారని అన్నారు. ఈ దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసి, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, బాలరాజ్, మక్సుద్, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మహమ్మద్ మైమూద్, నాగేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టి మీనాపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**నవాబు పేట్ డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

నవాబు పేట్ మండలం వట్టి మీనాపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ వేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ చిట్టిగిద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు. బి పర్మయ్య మాదిగ, అధికార ప్రతినిధి కె. కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షులు శంకర్ మాదిగ, హెచ్ కిష్టయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి చిన్న దానయ్య మాదిగ, కార్యదర్శి హెచ్ బీమయ్య మాదిగ, బాబు మాదిగ, కోశాధికారి బి శ్రీకాంత్ మాదిగ, ప్రచార కార్యదర్శి మనయ్య మాదిగ, రమేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు దుర్గయ్య మాదిగ, వెంకటయ్య మాదిగ, కె.వెంకటయ్య మాదిగ, కె బుచ్చయ్య మాదిగ, గౌరవ సలహాదారులు రాంచెంద్రయ్య మాదిగ, గలయ్య మాదిగ, నర్సిములు మాదిగ, ఈ కమిటీ గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

## మన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కారం నాగేంద్రబాబు

**దమ్మపేట డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం 12 మంది సభ్యులతో కలిపి నూతన క్లబ్ ఏర్పాటు చేసుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా కారం నాగేంద్ర బాబు ఏకగ్రీవంగా ఎన్ను కోవ డం జరిగిందని వారు మాట్లాడు తూ నాపై నమ్మకం ఉంచి నన్ను క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచినందుకు నేను క్లబ్‌ను ముందుకు నడిపించడంలో మరియు ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేయడానికి మీ ముందు ఉంటానని మన ప్రెస్ క్లబ్ దమ్మపేటలొ నీ ఏం క్షణం లో అయిన ప్రజలు వారి సమస్యలకి సంప్రదించొచ్చు అని కారం నాగేంద్రబాబు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి మైనారిటీ నాయకులు ఘననివాళి

**చౌటుప్పల్ డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

భారతదేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మహానేత దేశానికి ఎనలేని సేవలు అందించి భారతదేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ వార్త అత్యంత బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవన్ లో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ ఆరిఫ్, మునుగోడు నియోజకవర్గం ఐఎన్టి యుసి అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, మునుగోడు నియోజకవర్గం మైనారిటీ సెల్ ఇంచార్జీ రఫీ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నియోజక



కన్వీనర్ ఎస్కే జానీ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, చౌటుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ కార్యదర్శి మహ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నారాయణపురం డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

యదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామానికి చెందిన తండా జంగయ్య కు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగు తుందని పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని అన్నారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పేదవారికి ఆపద వచ్చినా మునుగోడు నియోజ కవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో సహా సహకారాలు ఎల్లప్పుడూ అందుతాయని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ధైర్యం, ఒక భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ జనగాం గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి, మునుగోడు నియోజకవర్గ ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బైకని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్‌తో ఎస్సీ వర్గీకరణ పై చర్చించిన మందకృష్ణ మాదిగ

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, వికారాబాద్ జిల్లా దిశ కమిటీ మెంబర్ వండ్ల నందు

**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

ఏస్సి వర్గీకరణ అమలుపై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అదిలాబాద్ ఎంపీ జి నాగేష్‌తో చర్చించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయం ఏక సభ్య కమీషన్ పేరిట జాప్యం చేయడం సరియైన పద్ధతి కాదు.. భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో తొందరగా వర్గీకరణ అమలు చేసి ఎస్సీ ఉప కులాలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాలన్నారు.



వ్యసనాలకు దూరంగా ఉంటూ..

## ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

- నైతిక జీవన శైలి అలవర్చుకొని ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి
- కార్డియోలజిస్ట్ దయ వాస్వని
- తాండూరు అధ్యక్షులు డా. జయప్రసాద్, బీసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్





**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

యువజాగృతి ఆధ్వర్యంలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) తాండూరు సహకారంతో నిర్వహించిన గుండె పోటుతో యువతలో సంభవించే ఆకస్మిక మరణాల నివారణ అంశం పై హొటల్ హిమాలయాలో జరిగిన అవగాహన కార్యక్రమం వివరణాత్మకంగా, సుదీర్ఘంగా కొనసాగింది. కార్డియోలజిస్ట్ దయ వాస్వని మాట్లాడుతూ గుండె ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధ వహించాలి అని వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు కలిగి శారీరిక శ్రమ చేయాలి అని 18ఏళ్ల వయస్సు నుండే షుగర్, బి.పి,థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ లాంటి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అని,ముఖ్యంగా యువత ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తూ ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారని ఇప్పటికైనా ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఏ మాత్రం అనుమానం ఉన్న డాక్టర్ను సంప్రదించి వారి సూచనలు కచ్చితంగా పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలి అని ఆమె సూచించారు, అలాగే వచ్చిన వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, జాగ్రత్తలు సూచించారు.

## భద్రత నియమాలు పాటించాలి

- ఎమ్ వి ఐ సంఘం వెంకట పుల్లయ్య



**సారపాక, డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి రా మెటీరియల్ సి సి ఏ ఆఫీస్ నందు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట్ పుల్లయ్య భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన ఐటీసీ అధికారులు .తొలత మొక్కలు నాటి మొక్కలు ప్రతి ఒక్కరు కూడా ఏదో ఒక సందర్భంలో ఒక్క మొక్కను ప్రతి ఒక్కరు నాటాలని పిలుపునిచ్చారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో ముఖ్యమైనదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలని అప్పుడే ప్రమాదాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రమాదం జరిగితే ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం మొత్తం కూడా సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి భద్రత ఏ విధంగా పాటించాలో వివరించారు. ప్రతి ఒక్కరు కూడా వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ నియ మనిబంధనలు ఆచరించాలని అప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని సూచించారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ అసెంబ్లీ స్పీక ర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారా బాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త, పద్మ విభూషణ్, రాజకీయ దురంధరుడు డాక్టర్.మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు అని భారత ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో మన్మోహన్ సింగ్ ది చాలా ముఖ్యమైన పాత్ర అని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ ఎనలేని మన్ననలు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, మరియు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మండల కేంద్రంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డా. శ్రీ మన్మోహన్ సింగ్‌కి అశ్రు నివాళిలు అర్పించిన నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు**



**నాంపల్లి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూల వెంకటయ్య మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి (రాజు) మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్ టౌన్ ప్రెసిడెంట్ పానగంటి వెంకటయ్య గౌడ్ నాంపల్లి హనుమంతు ఎదుల రాములు ఈద శేఖర్ సంగెం గణేష్ చిలువేరు బిక్షం గాదపాక రాజు పన్నాల మల్లయ్య పంగ కొండయ్య జాల ముత్యాలు పల్లె రామలింగం యాదయ్య వెంకటయ్య దేవత్ పల్లి కామిశెట్టి యాదయ్య పెరమళ్ళ ముత్యాలు కోరి జయరాములు కిష్టయ్య చత్రపతి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

**దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు**



**గాజువాక, డిసెంబర్ 27 (ప్రజాక్షేత్రం):**

గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతి పట్ల గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు దశాబ్ద కాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ పేరుగాంచారు అని పల్లా అన్నారు. కార్యక్రమంలో గాజువాక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు, జనసేన నాయకులు గంధం వెంకట్రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కరెంటు చార్జీల పెంపుతో అంధకారంలోకి ఆంధ్రప్రదేశ్**



**ఆళ్లగడ్డ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు నేడు ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలపై కరెంట్ చార్జీల బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి, ఆరు మండలాల పరిధిలోని జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ప్లకార్డులు చేత పట్టుకుని ఆళ్లగడ్డ పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఏ.డి.ఈ ఆఫీసు వరకు ర్యాలీగా బయలుదేరి నిరసన తెలుపుతూ ఎలక్ట్రికల్ ఏ.డి.ఈ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**



భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందగా దమ్మపేట మండలం గండుగుల పల్లి క్యాంపు కార్యాలయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయిందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు వారి హయాంలోనే పేద గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు ప్రధానంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి చరిత్రలో నిలిచారని అటువంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

# చక్రం తిప్పుతున్న వీఆర్వోలు

## - ఆఫర్ చేస్తేనే ఆన్లైన్
## - అధికారుల చుట్టూ రైతులు

**సిరివెళ్ల డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**



రెవెన్యూ కార్యాలయంలో కొందరు వీఆర్వోలు చక్రం తిప్పుతుండడంతో రైతులు వారి చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారు. పాత వెబ్ ల్యాండ్ ఉన్న భూమి, కొత్త వెబ్ లో లేకపోవడంతో ఉన్న భూమి రికార్డుల్లో లేకుండా పోతుందని రైతులు కొందరు వీఆర్వోల చుట్టూ తిరిగి చమట కార్చుకుంటున్నారు. శిరివెళ్ల మండలంలోని కొన్ని గ్రామాలు ఉండగా వాటిలో కొన్ని గ్రామాలకు మాత్రమే రీ సర్వే జరిగింది. వీటిలో కొన్ని గ్రామాలకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వగా, మరికొన్ని గ్రామాలకు ఇవ్వలేదు. జరిగిన కొన్ని గ్రామాలలో కూడా అవకతవకతలు జరగాయని ఆరోపణలు రావడం వల్ల వాటి విషయం మీద అడగగా వారికి పుస్తకాల పంపిణీ నిలుపుదల చేశారు. మళ్లీ రీ సర్వే జరపాలని రైతులు డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో రైతులకు ఉన్న భూమి కంటే తక్కువ భూమి 1బిలో ఉండడంతో లబోదిబోమంటూ వీఆర్వోల చుట్టూ తిరిగి తమ భూమి యధావిధిగా ఉండేటట్లు చేయాలని కోరి వారికి తాంబూలాలు సమర్పిస్తున్నారు. ఆఫర్ లేనిదే ఆన్లైన్ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పాత పాసు పుస్తకాల్లో భూమి యధావిధిగా ఉన్న ఆన్లైన్లో తక్కువ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు కావాలని రైతులకు ఉన్న భూమిని తగ్గించి పక్కవారిలో కలపడంతో ఎక్కువ భూమి ఉన్న రైతు అధికారుల చుట్టూ తిరుగుతూ టెన్షన్ పడుతున్నారు. రీ సర్వే జరిపి సర్వేరు, వీఆర్వోలు కొలతలు వేసిన యదార్థంగా వారికి ఉన్న భూమిని రికార్డులను నమోదు చేయించుకోవడానికి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి ఇక ఓపిక లేక తాంబూలం సమర్పించుకొని పనులు చేయించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రి సర్వే జరిపి రైతులు ఇబ్బంది పడకుండా వారి రికార్డు నమోదు చేయాలని కనీసం 1బి అప్డేట్ చేయాలని ఆదేశించిన చాలా గ్రామాల్లో ఆదేశాలు సైతం లెక్కచేయకుండా రెవెన్యూ కోసం పనిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు కాసులకు కక్కుర్తి పడడంతో భూమి రికార్డులు కాకి రెక్కలలా ఉంటున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బంది పడకుండా వారికి ఉన్న భూమి మేరకు రికార్డు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.

**తహసిల్దార్ వివరణ**

వీటిపై సిరివెళ్ల తాసిల్దార్ పుష్పకుమారి వివరణ కోరగా రైతులు ఎవరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని గ్రామాల్లో ఉండే సచివాలయంలో వారు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. రైతులు సమస్యలు పరిష్కారం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - కనీస వేతనం 26,000 నిర్ణయించాలి.
## - నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు

**నాంపల్లి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**




గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన 26,000 నిర్ణయించాలని ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ (సిఐటియు) టోకెన్ సమ్మె సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ త్రాగునీరు అందిస్తూ వెలుగుల్ని పంచుతూ ఎన్నో సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వాలు మారిన బతుకుల్లో వెలుగులు మాత్రం ఉండటం లేదు. ఇకనైనా కచ్చితంగా కనీస వేతనం అమలుచేసి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు గాదెపాక మరియమ్మ, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి అబ్బనబోయిన వెంకటయ్య, కోశాధికారి గంటపాక రవి, కొమ్ము గణేష్, తుమ్మలపల్లి జయపాల్ రెడ్డి, ఏదుళ్ళ వెంకటయ్య, గుండు అరుణ జిమ్మిలాల్ వంగూరి యాదగిరి, శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు ఏపూరి ఎల్లయ్య, రాపోతు నాగరాజు, రోశయ్య, లక్ష్మయ్య, సైదమ్మ, సులోచన, ఈరమ్మ, సిఐటియు మండల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో 'స్థానిక' జోష్

## - సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చ
## - జనవరి, ఫిబ్రవరిలో ఎన్నికలంటూ ప్రచారం
## - ప్రత్యేకంగా దృష్టి పెట్టిన రాజకీయ పార్టీలు

**హైదరాబాద్, డిసెంబరు 25(ప్రజాక్షేత్రం):**




"సర్పంచ్ ఎన్నికలు జనవరి, ఫిబ్రవరిలో అంటున్నారు.. నిజమేనా.! బీసీలకు రిజర్వేషన్లను పెంచుతారా? ఈసారి మన ఊరు సర్పంచ్‌గిరీ ఎవరికి వస్తదో!" ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో రచ్చబండల దగ్గర జరుగుతున్న చర్చ ఇది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా ఇదే చర్చ. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా "ఎన్నికలు ఎప్పుడంటున్నారు?" అనే ప్రశ్నతోనే సంభాషణలు మొదలవుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పునకు సంబంధించి కూడా విస్తృత చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు మారితే తమ గ్రామాల్లో సర్పంచ్‌గా, మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీగా ఏ సామాజిక వర్గానికి అవకాశం వస్తుందనే దానిపైనా బేరీజు వేస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా స్థానికంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందుకోసం గ్రామం, మండల స్థాయిలో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. పార్టీల వారీగా ఎవరి వర్గాలను వారు బలోపేతం చేసుకుంటున్నారు. ఓటర్ల జాబితాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతూ.. ప్రస్తుతం జాబితాలో ఎవరెవరు ఉన్నారు? ఎన్నికల నాటికి కొత్తగా ఓటు హక్కు వచ్చేవారు ఎవరైనా ఉన్నారా? అనేదానిపై గ్రామాల్లో తూర్పార పడుతున్నారు. మొత్తంగా రాష్ట్రంలో సంక్రాంతి కంటే ముందే స్థానిక జోష్ మొదలైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. క్షేత్రస్థాయిలోనూ ఇదే తంతు మొదలైంది. ప్రభుత్వం అమలుచేసిన రుణమాఫీ పథకం అందరికీ అందలేదని, స్థానిక ఎన్నికల కోసమే సంక్రాంతి నుంచి రైతు భరోసా, కూలీలకు రూ.12వేల సాయం అందిస్తామంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల నడుమ మాటల మంటలు రాజుకుంటున్నాయి.

**రిజర్వేషన్ల మార్పుపై ఆసక్తి..**

తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి 9నెలలు అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం పూర్తయి 7నెలలు అవుతోంది. వాస్తవానికి ఆయా పదవుల కాలం అయిపోయేనాటికే ఎన్నికలు జరిగి కొత్తవారు ఎన్నిక కావాల్సి ఉంది. కానీ, రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు, ఆ వెంటనే లోక్‌సభ ఎన్నికలు జరగడంతో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఆటంకం ఏర్పడింది. మరోవైపు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42శాతం పెంచుతామంటూ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిషన్(బీసీ డెడికేటెడ్ కమిషన్) బీసీల రిజర్వేషన్‌పై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందించనుంది. అనంతరం రిజర్వేషన్ల కేటాయింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. ఏ కులానికి ఎంత రిజర్వేషన్ కేటాయించినా.. అన్నీ కలిపి 50శాతానికి మించకూడదు. దాంతో ఈసారి స్థానిక ఎన్నికల్లో ఏ సామాజిక వర్గం వారికి ఎంత మేర అవకాశాలు లభించనున్నాయనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కార్మికుల సమ్మెను డిసెంబర్ 28న జయప్రదం చేయండి

**వలిగొండ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగింది.

ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మి కుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యంగా రాష్ట్ర ములో కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ జీవో 51 సవ రణ మల్టీ పర్పస్ విధానం రద్దు జీవో 60 ప్రకారం వేత నాలు ఇవ్వాలని పిఎస్ ఐ పిఎఫ్ అమలు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్లో

# తినుబండారాలపై అధిక రేటు

- వికారాబాద్ ఆర్టిసి బస్టాండ్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలు విక్రయిస్తున్నారు.



**వికారాబాద్ డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

జిల్లాలోని ప్రధాన బస్టాండ్లలో తినుబండారాల నీటి బాటిల్ ప్రయాణికులు అడిగిన కంపెనీ ఇవ్వకుండా వేరే బ్రాండ్ అమ్ముతున్నారు. నాసిరకమైన కంపెనీ బ్రాండ్ లేకుండా విక్రయిస్తున్నారు. పై 20 రూపాయలు ధర ఉంటే 25 నుంచి 30 రూపాయలు విక్రయిస్తున్నారు. వ్యాపారాలు అధిక ధరకు ప్రయాణికుల జేబుకు చిల్లి పెడుతున్నారు. ఎమ్మార్పీ రేట్లకు అమ్మడం లేదని ప్రణీకులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిఘవేయాలని ప్రజలు అంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల అవసరాలను ఆసరాగా చేసుకొని వాటర్ బాటిల్ బిస్కెట్ ప్యాకెట్లు ఇతరతులు తిను బండారాలు అధిక ధరలకు అమ్ముతున్నారు ఎమ్మార్పీ కంటే ఐదు రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. తిను బండరాలుపై తయారు చేసిన తేదీ వేయకుండానే విక్రయిస్తున్నారు. గట్టిగా నిలదీసి అడుగుతే ఇష్టముంటే తీసుకో లేదంటే బయట తీసుకోపో అని ప్రయాణికులకు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రయాణికులకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల

# ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం



**అమరావతి,ప్రజాక్షేత్రం:**

మాజీ ప్రధాని, ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌జీ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక రాజనీతిజ్ఞుడని కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఎదిగి దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని అన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, అభిమానులకు సానుభూతి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విచారం వ్యక్తం చేశారు. అతని దూరదృష్టి విధానాలు, ఆర్థిక సంస్కరణలు భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదగడానికి పునాది వేసిందని జగన్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం అత్యంత బాధాకరమని షర్మిల అన్నారు. భారత దేశ ఆర్థికశిల్పి మరణం దేశానికి తీరని లోటని వివరించారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి అందించిన సేవలు అమూల్యమని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచిరోజులు

- టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి



**గుంటూరు,ప్రజాక్షేత్రం:**

ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం దేవాలయాల వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయాలు, విగ్రహాలపై దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. పలు ఆలయాలకు చెందిన రథాలను సైతం కాల్చివేసిన ఘటనలు వెలుగు చూశాయని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేశారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో ఏ దేవాలయం నుంచి కూడా ఒక్క రూపాయి నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించకూడదని ఆయన డిమాండ్ చేశారు. మన హిందూ ఆలయాలను మనమే కాపాడుకోవాలని భాను పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి విజయవాడలో జనవరి 5న జరిగే శంఖారావం కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణకు తీర్మానం చేయనున్నట్లు భాను ప్రకాశ్ వెల్లడించారు.

# విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

- ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- వైకాపా ఆందోళనలో విమర్శలు గుప్పించిన అంబటి



**గుంటూరు,ప్రజాక్షేత్రం:**

మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం...కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు.. 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరపున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి బస్తాకు కనీసంరూ. 1740 గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా గిట్టుబాటు ధరకు కొనలేదని, 1300కు, 1400కు బేరాలు ఆడి మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారన్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడం లేదని అంబటి తీవ్రంగా ఆరోపించారు.

# ప్రతి కుటుంబం సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- పథకంతో ఆర్థిక స్వావలంబనతో పాటు పర్యావరణానికీ మేలు
- కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు
- మిగులు విద్యుత్ ద్వారా ఆదాయాన్నీ ఆర్జించవచ్చు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ప్రజాక్షేత్రం:**

భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ధి పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా లిలిలి.÷ఔపబబీసాజీణరజీస.ణనీల.తిని ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్ధిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు.గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకాలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసమే పర్లయ్య హత్య

- కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ నయీం అస్మీ



**ఏలూరు,ప్రజాక్షేత్రం:**

పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించా రు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయీం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘట నాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5 ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు.ఈ క్రమంలో కొన్ని రకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్ బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపెటటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

# నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్




**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళు లర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు.